మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 10-07-2025 | సంపుటి : 14 | సంచిక :34 | పేజీలు :8 | వెల : 3 |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 10-07-2025 | Volume :14 | Issue:34 | Pages:8 | Cost 3/ |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## వడోదర బ్రిడ్జి కూలిన ఘటనపై

# ప్రధాని మోదీ విచారం



గుజరాత్‌లోని వడోదరలో బ్రిడ్జి కూలిన ఘటనపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 50 వేలు పరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు. పద్రా దగ్గర మహిసాగర్ నదిపై ఉన్న గంభీర బ్రిడ్జి కూలిపోయింది. అకస్మాత్తుగా వంతెన కూలిపోవడంతో వాహనాలు, ప్రయాణికులు నదిలో పడిపోయారు. నదిలో వాహనాలు పడిపోవడంతో 10 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే ముప్పు ఉంది. రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు సహా వాహనాలు నదిలో పడిపోయాయి. రెస్క్యూ అపరేషన్ కొనసాగుతుంది. గల్లంతు అయిన వారి కోసం గాలిస్తున్నారు. ఇప్పటివరకు ఐదుగుర్ని కాపాడామని.. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.

2లో

# తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాసారు



హైదరాబాద్, జులై 9: చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంపై వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారని చెప్పిన సీఎం రేవంత్, నివేదికల వాస్తవ పరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచామన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది కొట్లాడారని, తెలంగాణ వచ్చాక కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ గుర్తు చేశారు.గత %దీ=ూ% ప్రభుత్వ నిర్ణయాల వల్లే తెలంగాణకు నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ నష్టపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, సవాల్ చేయలేదని సీఎం రేవంత్ స్పష్టత ఇచ్చారు.కేసీఆర్ పాలనలోనే కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ చెప్పారు. నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించిందని గుర్తు చేసిన సీఎం రేవంత్.. చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నీళ్ల సెంటిమెంట్ రేపుతున్నారన్నారు.ఇంకా సీఎం రేవంత్ ఏ మన్నారంటే.. 'ఒకాయన ప్రెస్ క్లబ్‌కి వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారు. వీధులు, క్లబ్బులు, పబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చకు రమ్మన్నాం. ఆయన పేరు చెప్పడం కూడా నా స్థాయికి తగదు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 %ువీజ%లు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవు.. గోదావరి నీరు కూడా రాయలసీమకు.. తరలించుకోండని జగన్‌కి కేసీఆర్ సలహాలు ఇచ్చారు. పదేళ్ల పాలనలో జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. రూ.1000 కోట్లు ఖర్చు చేసి ఉంటే %ూాదీజ% పూర్తయ్యేది. పాలమూరు-రంగారెడ్డి అంచనాలు పెంచి కూడా పూర్తి చేయలేదు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాశారు. మరణశాసనం రాసే హక్కు కేసీఆర్‌కి ఎవరు ఇచ్చారు. అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాన్ని నిలదీశారు. 'కృష్ణా ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే మనం వదిలితేనే ఏపీకి నీళ్లు వెళ్లేవి. కేసీఆర్ కారణంగానే కృష్ణా జలాల్లో ఏపీ నీటి దోపిడీ చేస్తోంది. గతంలో మంచి సూచనలు చేసిన చిన్నారెడ్డిని అవమానించారు. ఈ ప్రశ్నలు అడుగుదామంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రం కంటే తెలంగాణకు కేసీఆర్ వల్లే ఎక్కువ అన్యాయం. కేసీఆర్ చేసిన తప్పులకు వంద కొరడా దెబ్బలు కొట్టినా తప్పులేదు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం సమర్థంగా వాదనలు వినిపిస్తున్నాం. రాయలసీమకు నీళ్లు తీసుకోమని చెప్పే హక్కు కేసీఆర్‌కి ఎవరిచ్చారు. రాయలసీమ వాసులకు కేసీఆర్ పాలెగాడిగా మారారా?.' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

2లో

# మరోసారి ఆసుపత్రికి




హైదరాబాద్, జులై 09: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. గురువారం ఉదయం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నట్లు కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లే అవకాశముందని వారు వెల్లడించారు. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే.జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు.

2లో

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జులై 09: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవి లత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు.బుధవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు.పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు.2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు.

2లో

# రిటైర్మెంట్ తర్వాత ప్లాన్

ప్రకృతి వ్యవసాయం సైన్స్ ఆధారిత టెక్నిక్ అని, చాలా ప్రయోజనాలు ఉంటాయని అమిత్‌షా చెప్పారు. కెమికల్ ఫెర్టిలైజర్స్‌తో పెరిగే గోధుమలతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు.

న్యూఢిల్లీ: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ప్రజాజీవనం నుంచి తప్పుకున్న తర్వాత ఏమి చేయాలనుకుంటున్నారో వివరించారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెడతానని చెప్పారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, రిటైర్మెంట్ తరువాత తన సమయాన్ని వేదాలు, ఉపనిషత్తులు చదవడం, ప్రకృతి వ్యవసాయం చేయడానికి కేటాయించాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం సైన్స్ ఆధారిత టెక్నిక్ అని, చాలా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. కెమికల్ ఫెర్టిలైజర్స్‌తో పెరిగే గోధుమలతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. బీపీ, మధుమేహం, థైరాయిడ్, కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అవకాశం ఉందని చెప్పారు. ప్రకృతి సేద్యంతో రోగాలు లేకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చని, మందులపై ఆధారపడటం తగ్గుతుందని వివరించారు. ప్రకృతి సేద్యం వల్ల పంట ఉత్పత్తి కూడా పెరుగుతుందని, తన ఫామ్‌ల్యాండ్‌లో పంట 1.5 రెట్లు పెరిగిన అనుభవం తనకు ఉందని చెప్పారు.



## సీఎం మార్పు ఊహాగానాలు...

# ప్రియాంకను కలిసిన డీకే



న్యూఢిల్లీ: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ ని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

2లో

## సీఎం రేవంత్ రిక్వెస్ట్..

# స్పందించిన కేంద్రం..



సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రం స్పందించింది. తెలంగాణకు యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కోరారు. దీన్నిపై కేంద్రం స్పందించింది. తెలంగాణకు యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులు సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి జేపీ నడ్డా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎరువుల విషయంలో తెలంగాణ రైతుల అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధానంగా.. యూరియా కొరత లేకుండా చూస్తామన్నారు. అయితే యూరియాను ఇతర అవసరాలకు వాడకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

2లో

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

## ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ




**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 9)**కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి కార్మికుల తరపున ఉన్న 29 హక్కులు తీసేసి 4 కార్మిక విధానాలను అమలులోకి తీసుకురావడం జరిగిందని,దీనివల్ల కార్మికులకు అన్ని రకాలుగా అన్యాయం జరుగుతుందని అన్నారు.అందువలన కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరగాలని అన్ని కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని న్యాయం జరిగేదాకా కొట్లాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు రెబల్ శీను,జిల్లా నాయకులు బండారి రాజు, కోడిదల రాజు, గొలుసుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి అస్వస్థకు గురైన వారిని హాస్పిటల్ కి తరలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్, దొడ్ల రమేశ్





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**శంషిగుడా, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చు అనే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నించించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు సేవించి అస్వస్థతకు గురైన వారిని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**కూకట్‌పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు సేవించడంతో అస్వస్థతకు గురైన 13 మంది స్థానికులు రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో నిన్న రాత్రి వారిని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు వెంటనే అందించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నిబంధనలు, పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు శివాజీ,రాష్ట్ర ఓబీసీ నాయకులు సీ.ఎచ్. శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గుప్తా,ఫణీంద్ర శర్మ, ధార సాయి తదితరులు కూడ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్**



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 9)** రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరిలో ఈనెల 14వ తారీఖున నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం నాగారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ దశాబ్ది కాలం పాటు కుంటుపడిన ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియను ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే పున:పరిశిలించి, అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను తుంగతుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు మందుల సామేలు సమన్వయ వేదిక ద్వారా ఈ నెల 14 న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తిరుమలగిరి మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రజా పాలనకు మార్గదర్శకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కావున ఇట్టి భారీ బహిరంగ సభకు మన తుంగతుర్తి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యువజన సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గం హక్కుల్ని కాల రాస్తుంది..

## మండిపడ్డ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం నుండి మండల ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీసి అనంతరం అంబేద్కర్ సెంటర్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఇంటి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా

వారు మాట్లాడుతూ, పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసమే లేబర్ కోడలు. సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసిన కార్మికులు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గం హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేస్తే విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కుల ను కాల రాస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడులు కనుక అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందన్నారు. అలాగే సమ్మె చేసే హక్కు లేకుండా పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాటం నిర్వహించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికు ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. ఒకవైపున ధరలు ఆకాశాన్ని అందుతాయి మరోవైపున కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని. ఉపాధి హామీని నిర్వీర్యం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల బిక్షపతి, రైతు సంఘం మండల కార్యదర్శి బస్వ రామచంద్ర , సిఐటియు మండల అధ్యక్షుడు గోడిశాల శీను,ఏఐటిసి మండల అధ్యక్షులు బిల్లా తిరుపతిరెడ్డి,ఐలాపురం నరసింహ వ్యవసాయకార్మిక సంఘం చింత మైసయ్య వెంకటరెడ్డి,సిఐటియు బిక్కు ఉప్పలయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి



పరమేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం

**ఉప్పల్, జూలై 9 ( నమస్తే హైదరాబాద్ ):**

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ ఆధ్వర్యంలో కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఎం దృష్టికి తీసుకెళ్తానని పరమేశ్వర్ రెడ్డి ఉద్యమకారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ రాష్ట్ర కన్వీనర్. గరిక సుధాకర్, టి యు ఎఫ్ మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్,ఉద్యమకారులు బండ వినేష్, ఏరువా అశోక్, వినయ్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి గ్రామైక్య సంఘం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు






**ధర్మసాగర్ జులై 9 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలోని విజయలక్ష్మి ఇందిర మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిసి మేడం కవిత మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అందించే పథకాలను గురించి వివరిస్తూ మహిళలకు స్వయం అభివృద్ధి ఎలా చెందాలో చాలా క్షుణ్ణంగా తెలిపారు తదనంతరం మన పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ మంత్రి దానసరి అనసూయ సీతక్క జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %జ.శీ.ఖ% రజిత మరియు విజయలక్ష్మి గ్రామైక్య సంఘంలోని ఈసీ మెంబర్లంతా పాల్గొనడం జరిగింది

# నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకు భూముల బదలాయింపు

జిల్లాలో నక్కపల్లిలో ఏర్పాటు కానున్న బల్క్ డ్రగ్ పార్కుకు భూ కేటాయింపు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 27వ ఇ-కేబినెట్ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు భూముల కేటాయింపుల అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు అవసరాలకు ఏపీఐఐసీ ద్వారా భూములను బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు గతంలో ప్రతిపాదించిన విధంగా మొత్తం 2001.80 ఎకరాల భూములను ఇండస్ట్రియల్ పార్కు కారిడార్‌కు బదిలీ చేయనున్నారు. ఇదే క్రమంలో నక్కపల్లి సెజ్‌లో పరిశ్రమలకు కేటాయించిన స్థలంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, ప్లాంట్ డిజైన్ తదితర అంశాలపై కేంద్ర రీజనల్ ఫైనాన్స్ మినిస్ట్రీస్‌కు ప్రభుత్వం సమగ్ర నివేదిక ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది.

## మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ చేయూత : జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ చేయూత అందిస్తోందని,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ముఖ్యంగా ఆర్థిక సహాయం %-% స్వయం సహాయక సంఘాలకు రుణాల రూపంలో నిధుల మంజూరు,విద్య శిక్షణ %-% వ్యాపారాలు, స్వావలంబన కోసం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్‌లు,ఉద్యోగ అవకాశాలు %-% ప్రభుత్వ పథకాల ద్వారా ఉద్యోగాలు లేదా స్వంత వ్యాపారాల ప్రోత్సాహం,సమ్మేళనాలు, అవగాహన కార్యక్రమాలు %-% హక్కులు, ఆరోగ్యం, స్వేచ్ఛ వంటి అంశాలపై సెమినార్లు,పథకాలు %-% స్త్రీనిధి, మిషన్ భాగీరథ, మిషన్ కాకతీయ, ఐకేపీ , ఆదర్శ గ్రామాలు లాంటి పథకాల ద్వారా అందిస్తుందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక,సామాజిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు.స్త్రీనిధి సహకార బ్యాంకు ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నదని,స్వావలంబన కోసం శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి. ఐకేపీ (ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) ద్వారా గ్రామీణ మహిళలు సంఘటితంగా అభివృద్ధి చెందుతున్నారు అని అన్నారు.మహిళలు ఒకతే కాకుండా ఒకరినొకరు ప్రోత్సహిస్తూ,సమాజాన్ని మారుస్తూ ముందుకు సాగుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న కట్టుబాటుకు మనం ధన్యవాదాలు తెలియజేద్దాం.మహిళలు అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని,మరింత ముందుకు వెళ్లాలని,అభివృద్ధిలో భాగస్వాములవలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,ప్రభాకర్,సాదిక్,కార్తీక్ గౌడ్, కృష్ణ,లక్ష్మణ్,నరేష్,సర్దార్, రెహమాన్,శివ, హనీఫ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ వెంకట్ కు జెట్టి సినిమా హీరో కృష్ణ మానినేని రూ.2 లక్షల ఆర్థిక సహాయం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఫిష్ వెంకట్ కుటుంబానికి జెట్టి సినిమా హీరో కృష్ణ మానినేని అండగా నిలిచారు. ఫిష్ వెంకట్ ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న వెంటనే ఆయన ఆధ్వర్యంలో స్థాపించిన సేవా సంస్థ 100%ణతీఋఎం ఖీశీబఅఫ్ఱశీఅ% ద్వారా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ తన కుటుంబ సభ్యులకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా చందానగర్ పి.ఆర్.కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫిష్ వెంకట్ కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన కుతూరు స్రవంతికి రూ.2 లక్షల చెక్కును హీరో కృష్ణ మానినేని అందజేశారు. ఈ సందర్భంగా హీరో కృష్ణ నాని మాట్లాడుతూ చిత్రపరిశ్రమలో తనదైన హాస్యంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. 100%ణతీఋఎం ఖీశీబఅఫ్ఱశీఅ% లో పునరపి (అవయవ దానం అవగాహన కార్యక్రమం) మా ఆశయం మాత్రమే కాదు %-% అవసరంలో ఉన్నవారికి జీవితం ఇవ్వాలన్న సంకల్పమని అన్నారు. అవయవ దానంపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.. ఒక్క నిర్ణయం %-% ఒక జీవితం," అని తెలిపారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ లో రూ.4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులను బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని అన్నారు.సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రి గౌడ్, హరికృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ కు వెండి కిరీటం, హస్త, పాదాల తయారు కై లక్ష రూపాయలు ఆలయ కమిటీ కి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 9 ( నమస్తే హైదరాబాద్ ):**శ్రీరామ్ నగర్ బంగారు మైసమ్మ అమ్మవారి గుడికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి లక్ష రూపాయల వ్యయంతో అమ్మవారికి వెండి కిరీటం, హస్తాలు పాదాలు చేయించడానికి లక్ష రూపాయలు ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాల పండుగ లోపు ఆభరణాలు అందజేసేలా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, రామచందర్, శ్రీధర్ రెడ్డి, యూసుఫ్, అంజన్న, బొట్టు మల్లీ వెంకటయ్య, శేఖర్, గవాస్కర్, శ్రీనివాస్, కృష్ణ, రవి, యూసుఫ్, మంగోల్, శివ, బాలరాజు, ఈశ్వర్, చంద్రశేఖర్, రాజు, నరసింహ, పద్మ, కలమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్, జులై 9 ( నమస్తే హైదరాబాద్ ):**వైజయంతి థియేటర్ వద్ద వంద మంది కార్మికులతో తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ చిదురాల యాకస్వామి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా వైజయంతి థియేటర్ దగ్గర కూర్చొని కార్మికుల డిమాండ్లు సుప్రీం కోర్ట్ ఆర్డర్ ప్రకారం కనీసం 26,000 జీతం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, వయసు 60 ఏళ్లు వచ్చిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను కేటాయించాలని డిమాండ్ చేశారు. నాచారంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె కు నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ సంఘీభావం తెలియజేసి మద్దతు తెలియజేసి వారి న్యాయబద్ధమైన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, టేకులపల్లి రామచందర్, విటల్ యాదవ్, కట్ట బుచ్చన్న, రవి, ఎస్ ఎఫ్ ఏ , మున్సిపల్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**ఉప్పల్, జూలై 9 ( నమస్తే హైదరాబాద్ ):**
రామంతాపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం రాత్రి జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, బి ఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ తదితరులు హాజరయ్యారు.
గౌరవ చైర్మన్ ముత్యాల నరసింహ,
వైస్ చైర్మన్ జుట్టు నరసింహ ల ఆధ్వర్యంలో .. అంబేద్కర్ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఆరూరి ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల నరేష్,
కోశాధికారిగా బైగళ్ల భరత్ కుమార్,
గౌరవ సలహాదారులుగా ముత్యాల చిన్న నరసింహ,ఆరూరి ఈశ్వర్,ముత్యాల అంజయ్య,
ముత్యాల రమేష్,ముత్యాల బిక్షపతి,
ముత్యాల ఈశ్వర్, ముత్యాల జంగయ్య,
గుండె బిక్షపతి,ముత్యాల హరి దర్శన్,
వైస్ ప్రెసిడెంట్ లు గా చాతల శ్రీనివాస్,
ముత్యాల కుమార్,గడ్డ పురం అశోక్,
గోగర్ల లింగం,ముత్యాల ఐలేశ్వర్,
ప్రచార కార్యదర్శి లుగా ఉదయ్ శ్రీరామ్
గోగర్ల రాజు, ఏర్పుల చంద్రశేఖర్,
ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా ముత్యాల పాండు, ముత్యాల మధు,ముత్యాల ప్రేమ్ కుమార్,మద్దూరి రాకేష్, ముత్యాల మహేందర్,
ముత్యాల ప్రశాంత్,ముత్యాల బాలకృష్ణ,
ముత్యాల అరుణ్, గోగర్ల వెంకట్, ముఖేష్,
అఖిల్, ప్రణయ్,
భూపతి లు ప్రమాణ స్వీకారం చేశారు.

## ఉప్పల్ పారిశ్రామిక వాడలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం





**ఉప్పల్, జూలై 9 ( నమస్తే హైదరాబాద్ ):**
సీఐటీయు ఏఐటీయూసీ, హెచ్ ఎం ఎస్ యూనియన్ ల ఆధ్వర్యంలో బుధవారం జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉప్పల్ పారిశ్రామిక వాడలో విజయవంతమైంది. సిఐటియు నాయకులు జే.వెంకన్న, ఏఐటీయూసీ నాయకులు పరమేష్, జగ్గారెడ్డి, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా తీసుకురావడం జరిగిందని, వెంటనే వీటిని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను మార్చి బడా కార్పొరేట్ శక్తులకు పెట్టుబరుదారులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను ముందుకు తీసుకు వచ్చిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని బిజెపి రాష్ట్రాలలో అమలు చేయడం జరుగుతున్నదని, స్వాతంత్రం రాకముందు వచ్చిన తర్వాత సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ తుంగలో తొక్కారని ఈ చట్టాలను వెనక్కి తీసుకొని ఎడల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5తేదీన 282 జీవోను తీసుకువచ్చినది 8 గంటల పని విధాన్ని రద్దుచేసి 10 గంటల విధానాన్ని జీవో రిలీజ్ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పారిశ్రామిక వాడలో ఉదయం నుండి కార్మికులు ర్యాలీ నిర్వహించి తెరిచి ఉంచిన ఉన్న కంపెనీలను బందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, కృష్ణమూర్తి, కర్ణాకర్ కుమార్, శ్రీనివాసరావు, భీష్మాచారి, ఊర్మిళ, వెంకటేశ్వర్లు, స్వామి, వెంకటేష్, రవి, రాజు, జంగయ్య, ఆంజనేయులు, నాగరాజు,ఏఐటీయూసీ నాయకులు జగ్గారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోర్లుపాలెం రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే

జోన్-8 పరిధి బీఆర్‌టీఎస్ రోడ్డు నాయుడుతోట జంక్షన్ నుంచి పోర్లుపాలెం వరకూ ఆంధ్రా సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డులో ట్రాఫిక్‌పై సర్వే చేయాల్సిందిగా పోలీసులను కోరాలని జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. నాయుడుతోట-పోర్లుపాలెం రోడ్డు ప్రస్తుతం సుమారు 40 అడుగులు వెడల్పున ఉండగా, దీనిని వంద అడుగులకు విస్తరించేందుకు అధికారులు నిర్ణయించడం, రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ (ఆర్‌డీపీ) చేయడంపై 'కూటమి నేత మాస్టర్ ప్లాన్' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. అవసరం లేకపోయినప్పటికీ అస్మదీయులైన వారికి టీడీఆర్‌లను ఇచ్చేందుకు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు దిద్దుబాటు చర్యలపై దృష్టిసారించారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 20 రహదారుల్లో అత్యవసరంగా విస్తరించాల్సిన వాటిని పక్కనపెట్టి గంటకు పది వాహనాలు మించి తిరగని రోడ్డును ఆగమేఘాల మీద విస్తరించాల్సిన అవసరం ఏమొచ్చింది?, ?రైల్వే ట్రాక్ కారణంగా రోడ్డు డెడ్ ఎండ్ అవుతున్నందున భవిష్యత్తులో అటువైపు నివాసాలుగానీ, పరిశ్రమలుగానీ వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా ఎందుకు విస్తరించాలని నిర్ణయించారు?...వంటి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారుల వద్ద సమాధానం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఆ రోడ్డును విస్తరణ జాబితాలో చేర్చాల్సి వచ్చిందని చెబుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పడానికి సాహసించలేకపోతున్నారు. అయితే రోడ్డు విస్తరణకు ఆర్‌డీపీ ఇప్పటికే పూర్తయినా ఇంకా ఆమోదం పొందలేదని, నంబర్ కూడా జారీకాలేదు కాబట్టి, ప్రతిపాదనను ఇప్పుడు నిలిపివేసేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమ తప్పులేకుండా రోడ్డు విస్తరణను నిలిపేసేందుకు వీలుగా ఆ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంది?, గంటకు ఎన్నివాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి?, భవిష్యత్తులో ట్రాఫిక్ ఏ స్థాయిలో పెరిగే అవకాశం ఉందనే విషయాలను తెలుసుకునేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సర్వే చేయాలంటూ ట్రాఫిక్ పోలీసులను కోరాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు.

# పని భారం తగ్గించాలి



**నమస్తే హైదరాబాద్ :** ఆశా కార్యకర్తలకు అదనపు పనిభారాన్ని తగ్గించాలని పల్నాడు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి కోరారు. బుధవారం పెదకూరపాడు స్థానిక బస్టాండు ఏరియాలో ఆశా కార్యకర్త సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు పట్ల పై అధికారులు చులకన భావంతో మాట్లాడటం తగదన్నారు. కేటాయించిన పనులు కంటే అధికంగా పనులు చెప్పడం, చేయించడం సరైన విధానం కాదన్నారు. పని భారమైంది అని అడిగిన వారిపై మీరు స్వచ్ఛందంగా పనిచేస్తామని సంతకాలు పెట్టి వచ్చారని బెదిరించడం సమంజసం కాదన్నారు. ఇటువంటి పద్ధతులు మార్చుకోవాలన్నారు. రాజ్యాంగం ప్రకారం పనికి తగ్గ వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు తమ సమస్యలను ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు,నోట్స్ పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఈరోజు కందుకూరు మండలం గొల్లవారి పాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో తో విద్యార్థులు చాలా పేదవారు, వారికి అవసరమైన విద్యా సామాగ్రి అందించినందుకు సొసైటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు పి.గౌతమ్ శివ తేజ, రవ్వా శ్రీనివాసులు, పాఠశాల ఉ పాధ్యాయురాలు పద్మ, పా ల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



**నమస్తే హైదరాబాద్ :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం తీవ్రంగా ఖండించారు. మహిళలను వ్యక్తిగతంగా దూషించడం , మానసికంగా ఆవేదనకు గురి చేయడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్యగా ఉందన్నారు. మహిళల పట్ల అనభ్యకరమైన పదజాలం ఉపయోగించిన నాయకులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధించడం ప్రశ్నార్థకమే అవుతుందన్నారు. రాజకీయ నాయకులు సామాన్య ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలే తప్ప అసహ్యించుకునే విధంగా ఉండకూడదన్నారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ప్రజలు తగిన రీతిలో సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న బెంజిన్.. పీలిస్తే క్యాన్సర్ వస్తుందా..!

వాయు కాలుష్యం హైదరాబాద్‌ను భయపెడుతోంది. మితిమీరిన కాలుష్యం నగరంలో విషాన్ని నింపుతోంది. శ్వాస తీసుకుంటే చాలు ఆయువు మూడే ప్రమాదం ముంచుకొస్తుంది. ధూళి, సీసం తరహా సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల్లోకి చేరి తూట్లు పొడుస్తున్నాయి. వాయు కాలుష్యం విజృంభించడానికి వాహనాలు, చెత్త కాల్చడం, నిర్మాణ రంగాల వ్యర్థాలు కారణమని పర్యావరణవేత్తలు అంటున్నారు. వాయు కాలుష్యం పెరుగుతుండటంతో ప్రజలు శ్వాస కోస వ్యాధులు, క్యాన్సర్ బారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా అసహజ మరణాలకు ఐదో అతిపెద్ద కారణం వాయు కాలుష్యం.పర్యావరణ నిపుణుల ఆందోళన.. గత ఐదేళ్లుగా హైదరాబాదులో గాలి కాలుష్యం విపరీతంగా పెరుగుతోంది. నగర శివారు ప్రాంతాల్లో సైతం కాలుష్యం తీవ్రత ఎక్కువగా ఉంది. హైదరాబాదులో చాలాచోట్ల ఎయిర్ క్వాలిటీ మోనిటరింగ్ పరికరాలు అందుబాటులో లేవు. డేంజర్ బెల్ మోగిస్తున్న బెంజిన్ వాయువు గాలిలో ఎంత శాతం ఉందో ఇంతవరకు మానిటరింగ్ చేయలేదు. బెంజిన్ క్యాన్సర్ కారకం అని తెలిసి ఇదివరకు పెట్రోల్‌లో తీసివేశారు. డీజిల్‌లో తీసివేయాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. రిఫైనరీ స్థాయిలో బెంజిన్‌ను తీసివేయాలి. హైదరాబాదులో యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్సిట్ అథారిటీ ద్వారా రవాణా రంగం నుంచి వచ్చే కాలుష్య నియంత్రణకు సూచనలు జారీ చేయాలి. మొట్టమొదట హైదరాబాదులో ఏర్పడిన యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్సిట్ అథారిటీ 10 ఏళ్లలో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు.. పీఎం 10 ధూళికణాలు, పీఎం 2.5 ధూళికణాలు చిన్న సూక్ష్మ రేణువులు గాలిలో అధికంగా ఉంటాయి. ఊపిరితిత్తుల్లోకి వెళ్లిన తర్వాత అక్కడ స్టక్ అయ్యి గాలి ప్రసరణను అడ్డుకుంటాయి.

# కార్యకర్తలకు అందుబాటులో ఎమ్మెల్యే భాష్యం



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ గుంటూరు క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు ఎమ్మెల్యే ప్రవీణ్



పెదకూరపాడు

# పెద్దవడుగూరులో దేశవ్యాప్త సమ్మె విజయవంతం



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ.పెంచిన పని గంటలను తగ్గించాలని దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాలు నిర్వహించిన దేశవ్యాప్త సమ్మె పెద్దవడుగూరు మండల కేంద్రంలో విజయవంతం అయింది. స్థానిక చిన్నవడుగు రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన, గుత్తి రోడ్డు సర్కిల్లో



మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి %ాఖీ×% జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి హాజరయ్యారు. సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిలేటి, అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు నాగరాణి,భాగ్యలక్ష్మి , ఆశ యూనియన్ నాయకురాల్లో కామాక్షి,ఐకెపి మండల అధ్యక్షుడు శివకుమార్, హమాలీ యూనియన్ నాయకులు వీర తదితరులు పాల్గొన్నారు.





**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్. రాష్ట్ర అధ్యక్షులు. బిషప్. డాక్టర్. ఎజ్జల బాలరాజు వారి. అధ్యక్షతలో. పల్నాడు జిల్లా గెట్ టు గెదర్ మరియు బిషప్. గా ఆర్డినేషన్లు. బిషప్.డాక్టర్. జయప్రకాష్ గంజికుంట. ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్. చీప్ అడ్వైజర్ అండ్. పల్నాడు జిల్లా ప్రెసిడెంట్. వారి ఆధ్వర్యంలో. పల్నాడు జిల్లా మాచవరం. ఎ.స్సీ కాలనీ.బిషప్.పేరం సుందర రావు వారి జీసస్ గాస్పల్ మందిరంలో ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ కమిటీ. బిషప్పులు. గౌరవ అధ్యక్షులు. యమ్. రత్నకుమార్ వైస్ ప్రెసిడెంట్. మోహన్ గారు. జనరల్ సెక్రెటరీ. సిహెచ్ దైవ ప్రకాష్ . ట్రెజరర్. సిహెచ్ మోషేష్. వర్కింగ్ ప్రెసిడెంట్. ఆంద్రాస్ జోసఫ్. గౌరవనీయులు.జె విజయ్ కుమార్. స్టీఫెన్ గారు. పల్లి జాన్ బాబు. ఎల్ క్లారిన్ శాస్త్రి. వర్ల ఆదామ్. జీవరత్నం. సత్య కిరణ్. పాల్గొని. ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ తరపున. ఏ.పీ స్టేట్ చీప్ అడ్వైజర్ గా మరియు. పల్నాడు జిల్లాకు ప్రెసిడెంట్ గా. బిషప్.డాక్టర్.జయప్రకాష్ గంజికుంట ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. జిల్లాకు కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కమిటీలో.ప్రత్యేకంగా కౌన్సిల్ తరపున. ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిషప్. పేరం.సుందర రావు ని. పల్నాడు జిల్లా డైరెక్టర్. బిషప్. ఎద్లూరి రాంబాబు. ( పాల్) ని. స్టేట్ కమిటీ వారు. అందరూ కలిసి. ఏపీ స్టేట్ చీఫ్ అడ్వైజర్.అండ్.పల్నాడు జిల్లా ప్రెసిడెంట్. బిషప్ డాక్టర్ జయప్రకాష్ వారి ద్వారా బిషప్పులుగా అభిషేకం చేసి. ఆర్డినేషన్లు ఇచ్చి కౌన్సిల్ తరపున సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో.పల్నాడు డిస్టిక్ పాస్టర్స్. ఫెలోషిప్ ప్రెసిడెంట్లు. జనరల్ సెక్రెటర్లు. ట్రెజరర్లు. నాయకులు.పెద్దలు.లీడర్స్. జిల్లా వైడిగా పాల్గొన్నారు. స్టేట్ కమిటీ వారు. బిషప్ డాక్టర్ జయప్రకాష్ ని నూతనముగా అభిషేకము తీసుకున్న బిషప్పుల్ని. నూతన కమిటీని. అభినందించి. సన్మానించి.ప్రార్థనలు చేశారు. అలాగే. పల్నాడు జిల్లా నూతన కమిటీ వారు కూడా. స్టేట్ కమిటీ వారందరినీ సన్మానించి దేవునిని మహిమ పరిచారు. ఎంతోమంది సేవకులు సేవకురాళ్లు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవునికి మహిమ కరముగా అద్భుతముగా జరిగినది.



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల మండలం, జంగాలపల్లె గ్రామంలో మసిపోగు మరియబాబు కుమార్తె వివాహ వేడుకలో ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యలక్ష్మి.. వచ్చేసింది!

**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో రైతులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. దాదాపు రెండు నెలలుగా పేరుకుపోయిన ధాన్యం బాకీ లకు మోక్షం కల్పించింది.ఈ మేరకు 24 గంట ల్లోగా వీటిని చెల్లించాలని బుధవారం జరిగిన కేబినెట్ సమా వేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పేరుకు పోయి న రూ.362.72 కోట్ల బాకీలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ పనులు ఆసన్నమైన తరుణంలో బాకీలు పంట పెట్టు బడికి ఉపయోగపడనున్నాయని రైతులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు.

# వృద్ధుల ఆశ్రమానికి ఆర్థిక సహాయం అందించిన.. గంగసాని

**నమస్తే హైదరాబాద్ :** పామూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి వృద్ధుల ఆశ్రమానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నాయుడుపేటలోని మేరీ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులైన బెన్నీ కి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బెన్ని, దండు నారాయణరెడ్డి, మోహన్ రాజు, బోసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** ,కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని జూలై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కందుకూరు పట్టణంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి, సెక్యూరిటీ, స్కీం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీకి మద్దతు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారు వారి అధికారం నిలబెట్టుకోవాలన్న కోరికతో కార్మిక చట్టాలను, ప్రజా వ్యతిరేక విధానాలను మన రాష్ట్రంలో అమలు చేయటానికి మద్దతు తెలుపుతున్నారని వారు దుయ్యపట్టారు. కార్మికుల చట్టాలను కాలరాసే జీవోలను వెంటనే ఉప సంహరించుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చుకునేందుకు 42 రోజులపాటు సమ్మెబాట పట్టామని ఆ సమయంలో టిడిపి, జనసేన నాయకులు మా వద్దకు వచ్చి అధికారంలోకి వస్తే మీ న్యాయమైన డిమాండ్ లను నెరవేరుస్తామని మాకు హామీ ఇచ్చారని, వారు అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న మమ్మల్ని పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. సరికొత్త యాప్ లతో పని భారం పెంచారే తప్ప జీతాలు మాత్రం పెంచలేదని, పెరిగిన ధరల ప్రకారం కుటుంబాలు జరగక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారంటే అది కేవలం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల చేస్తున్న శ్రమ వల్లనేనని అలాంటి మాకు సమాజంలో గౌరవం ఇవ్వకుండా మాకు సమాన పనికి సమాన వేతనం వేయకుండా ఇబ్బందులకు గురి చేయటం సరికాదని అన్నారు. ఎన్నికల హామీల్లో మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మళ్లీ ఉద్యమ బాట పట్టి మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఎంత కాలమైనా పోరాటం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి వై ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ, సిఐటియు జిల్లా నాయకులు గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు డిరామ్మూర్తి, ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి చేవూరి దుర్గాప్రసాద్, కత్తి విజయ్, పులి నాగేశ్వరరావు, రిటైర్డ్ వార్డెన్ సామాజికవేత్త బి వెంకటేశ్వర్లు, మెండా మహీంద్ర, జె రవి, కంకణాల బ్రహ్మయ్య, రమేష్, సిఐటియు నాయకులు టి వెంకట్రావు, బి.యం. రాయుడు, ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లికా ఎం పద్మ ఎస్.కె షాహిదా, కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మద్దులూరి నరసింహ, ధన్యాసి మహేష్ బాబు, కందుకూరు అంగన్వాడి అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె. రహమతున్నీసా, కందుకూరు మున్సిపల్ యూనియన్ సిఐటియు నాయకులు దార్ల శేషమ్మ, వడ్డేముక్కల రమణమ్మ, ఎద్దు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆర్థిక సాయం



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, సరికొండపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలను ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారు ఈరోజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు వంట సామాన్లు, బియ్యం, మరియు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అగ్నిప్రమాదంతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా జివి భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణ సాయం అందించడమే కాకుండా, దీర్ఘకాలిక పునరావాసానికి కూడా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు,పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా,అఖిలపక్ష ర్యాలీ



హుజూర్ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతుగా,ఇందిరా చౌక్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్,వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో కాంగ్రెస్,సీపీఐ సీపీఎం పార్టీ నాయకులు మరియు కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తన్నీరు మల్లికార్జున్ మరియు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి లు మాట్లాడుతూలి

కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయం,వారి నడ్డి విడిచేలా ఉంది.అని



కార్మికుల పని గంటల విషయంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం సరైనది కాదు.8 గంటల పనిని 10 గంటకు పెంచే దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం. దానివలన మహిళ కార్మికులకు రక్షణ లేకుండా పోతుంది.మహిళలు రాత్రి వేళలో పనిచేసే పరిస్థితి వస్తుంది.బిజేపి పాలిత రాష్ట్రాల్లో ఈ విధానం అవలంబిస్తున్నారు.

కార్మిక వ్యతిరేక నిర్ణయాలను మోడీ సర్కార్ తీసుకుంటుంది.కార్మికుల అందరూ ఐక్యంగా ఉంటే,ఏ ప్రభుత్వమైన తలవంచాల్సిందే.సంఘటిత, అసంఘటిత కార్మికుల అందరికి,కనీస పెన్షన్ నెలకు,9000 పెన్షన్ ఇవ్వాలి.పాత పెన్షన్ పద్ధతిని పునవృద్ధించాలి.%చీరూ డ ఖూ% ను రద్దు చేయాలి.

# నూతన అడ్మిన్లను మర్యాద పూర్వకంగా కలిసిన కళాశాలల యాజమాన్యాలు

## సిడిసి డీన్, సి.ఈ లకు అభినందనలు తెలిపిన నేతలు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం లో ఇటీవల కాలంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి సూచనల మేరకు ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు పరిపాలన పరమైన మార్పులలో భాగంగా పలువురు అడ్మిన్ లను మార్చడం జరిగింది.ఇందులో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ (సి.ఈ)గా పని చేసిన పూర్వపు ఓ.ఎస్డి డాక్టర్ కే.వి.ఎన్. రాజును ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి కళాశాలల అభివృద్ధి మండలి (సిడిసి) డీన్ గా నియమించడం జరిగింది. అదే సమయంలో సిడిసి డీన్ గా ఉన్న ప్రొఫెసర్ సోమ శేఖరను సి.ఈ గా నియమించారు. సిడిసి డీన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కే.వి.ఎన్.రాజు, సి.ఈ గా బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ సోమ శేఖర తదితరులను ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న పలు బి.ఎడ్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు సంఘం నేతలు వై. వెంకటేశ్వర రావు, యూ.చంద్రా రావు, డాక్టర్ ఎల్.వి. రెడ్డి,గఫార్ ఖాన్ తదితరుల ఆధ్వర్యంలో బుధవారం సాయింత్రం కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. వీరితో పాటు కనిగిరి లోని జి సి అండ్ వై పి ఎన్ డిగ్రీ కళాశాల అధినేత వై. సుబ్బారావు, ఒంగోలు లోని బి.వీ. ఎస్. పి. ఎం. డిగ్రీ కళాశాలల చైర్మన్ బి. సూర్య నారాయణ తదితరులు కలిశారు.ఈ కార్యక్రమంలో ఇద్దరు అడ్మిన్ లను గౌరవ పూర్వకంగా కలుసుకుని హృదయ పూర్వక అభినందనలు తెలియ జేసిన వారిలో అఖిమ్, సాయి ప్రదీప్ బి. ఎడ్ కళాశాల, శంకర్ రెడ్డి బి. ఎడ్ కళాశాల, యస్వంత్ బి. ఎడ్ కళాశాల, శ్రీ హర్ష బి. ఎడ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు ఉన్నారు.

# ఏ.కే.యూ ఉన్నతాధికారులను కలిసిన నూతన సిడిసి డీన్ డాక్టర్ రాజు

## విసి,రిజిస్ట్రార్ లకు కృతజ్ఞతలు



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల కాలంలో ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం నందు ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి సూచనల మేరకు ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు పరిపాలన పరమైన మార్పులలో భాగంగా పలువురు అడ్మిన్ లను మార్చుతూ ఉత్తర్వులను జారీ జేశారు. ఇందులో భాగంగా అప్పటి వరకూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లో కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ (సి.ఈ)గా పని చేసిన పూర్వపు ఓ.ఎస్డి డాక్టర్ కే.వి.ఎన్. రాజును ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి కళాశాలల అభివృద్ధి మండలి (సిడిసి) డీన్ గా నియమించడం జరిగింది. యూనివర్సిటీ పరిధిలో ఉన్న అడ్మిన్ స్థానాలలో ప్రత్యేక గుర్తింపు కలిగిన సిడిసి డీన్ స్థానాన్ని తనకు కేటాయించి నందుకు గాను నూతన సిడిసి డీన్ గా ఇటీవల కాలంలో విధుల్లో చేరిన డాక్టర్ కే.వి.ఎన్. రాజు బుధవారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులను మర్యాద పూర్వకంగా కలుసుకొని హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వి.సి. ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులు నూతన సిడిసి డీన్ డాక్టర్ రాజుతో మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో గుర్తింపు పొంది ఉన్న అన్ని కళాశాలలకు సకాలంలో ఆఫిలియేషన్లు ఇచ్చేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు నూతనంగా సిడిసి డీన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కే.వి.ఎన్.రాజును ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి చెందిన పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు,పలువురు అతిథి అధ్యాపకులు గౌరవ పూర్వకంగా కలుసుకుని హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. సిడిసి డీన్ డాక్టర్ రాజును కలిసిన వారిలో ఏ.కే.యూ కు చెందిన అధ్యాపకులు డాక్టర్ ఎస్.విజయ్ కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ వనిత, డాక్టర్ లేతవడ్ల. కృష్ణ, డాక్టర్ నరసింహరావు, డాక్టర్ జడ. అరుణ్ కుమార్, డాక్టర్ కోటేశ్వరి తదితరులు ఉన్నారు.

# చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించి 25,000 ఆర్థిక సహాయాన్ని అందించిన టీడీపీ నేతలు



క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ **కోట.దివాకర్** మండలం లోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ సయ్యద్ మస్తాన్ గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు బుధవారం వారి గృహానికి వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పంగులూరి.పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల.సురేష్ యాదవ్, మాదల.సత్యనారాయణ, కొండపల్లి.అప్పారావు, చిరుమామిళ్ళ.శ్రీనివాసరావు, పంగులూరి.లక్ష్మయ్య, కటికల.బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కారంపూడి సర్పంచ్ బాలు నాయక్, నాగారపు రామకృష్ణ, మాజీ ఎంపీపీ నాగుల్ నాయక్, నీళ్ళ అంజయ్య, వట్టికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముటుకూరు యస్సీ మాదిగ కాలనీ లో ఘనంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు.

**నమస్తే హైదరాబాద్ :** దుర్గి మండలం,ముటుకూరు ఎస్సీ మాదిగ కాలనీలో మహానేత వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలుఅభివృద్ధి,సంక్షేమ పథకాల ప్రధాత ముటుకూరు వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ యస్సీ మాదిగ కాలనీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.ముటుకూరు యస్సీ మాదిగ కాలనీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి,బాణా సంచాలు కాల్సారు,యస్సీ మాదిగ కాలనీ నాయకులు మాట్లాడుతూ... వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108,104, అర్హులందరికీ ఇళ్ళు,ఉచిత విద్యుత్,రుణ మాపీ,ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

పేదలకు దేవుడులాగా నిలిచి అపర భగీరథుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు.ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహానాయకుడు వైయస్సార్ అని తెలిపారు.సంక్షేమానికి పేట్టిన పేరు వైఎస్ఆర్ అని,రైతుల,విద్యార్థుల, బడుగు బలహీన వర్గాల,మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు.రైతును రాజు చేసింది వైఎస్ఆర్ అని అన్నారు.వారి హయాంలో రాష్ట్రంలో



ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.వైఎస్ఆర్ బాటలోనే పయనించి జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసి ఆశయాలను సాధిస్తామన్నారు. జోహార్ వైఎస్ఆర్...వైఎస్ఆర్ జోహార్ అంటూ పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మహిళలు పాల్గొని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .

## సినిమా



# ఆనంద్ మూవీ హీరో రాజా గుర్తున్నారా..?

డైరెక్టర్ శేఖర్ కమ్ముల సినిమాలకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పటివరకు ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు. అందులో ఆనంద్ సినిమా ఒకటి. ఈ మూవీ పేరు చెప్పగానే.. ఒక మంచి కాఫీ లాంటి అబ్బాయి అనే డైలాగ్ సైతం గుర్తుకువస్తుంది. డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ ఈ సినిమాకు సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇందులో హీరోగా ఆనంద్, కథానాయికగా కమలిని నటించారు. ఈ చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే ఈ సినిమా తర్వాత పలు చిత్రాల్లో హీరోగా.. అలాగే సెకండ్ హీరోగా కనిపించారు రాజా. కానీ ఇప్పుడు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే రాజా ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించారనే వార్తలు అప్పట్లో సంచలనం సృష్టించారు. ఇంతకీ రాజా ఎక్కడున్నారు..? ఇప్పుడేం చేస్తున్నారు ? తెలుసుకుందామా.

రాజా సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని పేరు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న రాజా.. ఆ తర్వాత ఒంటరిగానే జీవితాన్ని గడిపారు. ఆ తర్వాత అమెరికాలో ఉద్యోగం తెచ్చుకుని సెటిల్ అయ్యారు. ఆ తర్వాత నటనపై ఆసక్తితో థియేటర్ యాక్టింగ్ కోర్సులో చేరారు. ఆ తర్వాత అవకాశాల కోసం ఎన్నో ఆడిషన్స్ ఇచ్చారు. ఒకసారి సికింద్రాబాద్ క్లబ్ లో నాటకం వేయడానికి వచ్చి విలేకరుల కళ్లల్లో పడ్డారు. దీంతో ఓ చినదాన సినిమాలో ఛాన్స్ వచ్చింది. ఇక ఆనంద్ సినిమాతో ఇండస్ట్రీలో సూపర్ క్రేజ్ సొంతం చేసుకున్న రాజా.. ఆ తర్వాత వెన్నెల, మాయా బజార్, మొగుడు పెళ్లాం ఓ దొంగోడు, ఇంకోసారి, ఓ చినదాన వంటి సినిమాల్లో నటించారు. తెలుగులో రాజా నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఇండస్ట్రీకి దూరమయ్యారు రాజా. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న రాజా.. ప్రస్తుతం ఫాస్టర్ గా మారారు. అయితే గతంలో రాజా ఆత్మహత్య చేసుకున్నారంటూ ప్రచారం నడిచింది. గతంలో అలీతో సరదాగా షోలో పాల్గొన్న రాజా.. ఆవార్తలపై స్పందిస్తూ.. సినిమాలు లేవు.. అవకాశాలు ఇవ్వడం లేదని.. దీంతో డిప్రెషన్ లోకి వెళ్లిపోయి సూసైడ్ అటెమ్ప్ట్ చేశానంటూ వార్తలు రాశారు. బతికున్న మనిషిని అలా చంపేయడం కరెక్ట్ కాదని అన్నారు. ప్రస్తుతం రాజా ఫాస్టర్ గా దేవుడి గురించి స్పీచ్ ఇస్తుంటారు.




# మూత్రం పసుపు రంగులో వస్తుందా..? ఆ ప్రమాదకర వ్యాధులకు సంకేతం కావొచ్చు..



చాలా సార్లు, మనం ఉదయం నిద్రలేవగానే.. మూత్రం రంగు లేత పసుపు నుంచి ముదురు పసుపు వరకు ఉండటం మనం చూస్తాము. చాలా మంది దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తారు.. కానీ ఇది శరీరం లోపల జరుగుతున్న కొన్ని ప్రక్రియలకు సంకేతం కావచ్చు. మూత్రం రంగు శరీరంలో ఉన్న నీటి పరిమాణం, ఆహారం, మందులు, ఆరోగ్య సంబంధిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితి అప్పుడప్పుడు సంభవిస్తే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. కానీ ఇది ప్రతిరోజూ జరుగుతుంటే.. దానితో పాటు మంట, దుర్వాసన లేదా ఏదైనా ఇతర లక్షణాలు కూడా కనిపిస్తే.. అలాంటి వాటిని విస్మరించకూడదు. ఇది మీ శరీరంలో విటమిన్లు అధికంగా ఉండటం లేదా ఇన్ఫెక్షన్, డీహైడ్రేషన్ వంటి పరిస్థితిని సూచిస్తుంది. ఉదయం మూత్రం పసుపు రంగులో ఉంటుంది.. ఎందుకంటే శరీరం రాత్రంతా నీరు లేకుండా ఉంటుంది. దీని కారణంగా మూత్రం మరింత గాఢంగా అంటే మందంగా మారుతుంది. దీనితో పాటు, శరీరంలో నీరు లేకపోవడంతో, మూత్రం రంగు మరింత ముదురు రంగులో కనిపిస్తుంది. కొన్నిసార్లు విటమిన్ సప్లిమెంట్లు, ముఖ్యంగా విటమిన్ బి కాంప్లెక్స్ తీసుకోవడం వల్ల మూత్రం పసుపు రంగులోకి మారుతుంది. డీహైడ్రేషన్ కాకుండా, శరీరంలో కొన్ని ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల సంబంధిత సమస్యలు అభివృద్ధి చెందుతున్నాయని ఇది సంకేతం కావచ్చు. ప్రతి సందర్భంలోనూ పసుపు మూత్రం.. వ్యాధికి సంకేతం కానప్పటికీ, అది చాలా కాలం పాటు కొనసాగితే, దానిని ఖచ్చితంగా తనిఖీ చేయాలి.

పసుపు మూత్రం ఏ వ్యాధులకు సంకేతం?..

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ జైన్ వివరిస్తూ.. నిరంతర పసుపు లేదా ముదురు మూత్రం (యెల్లో యూరిన్) అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. దీనికి అత్యంత సాధారణ కారణం డీహైడ్రేషన్. దీనితో పాటు, ఇది %ఖు×% అంటే మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, కామెర్లు లేదా మూత్రపిండాల సమస్యలు లేదా కాలేయ వ్యాధుల సంకేతం కూడా కావచ్చు. బలమైన వాసన, మంట లేదా మూత్రంతో నురుగు వంటిది ఉంటే.. ఇవి ఇన్ఫెక్షన్ సంకేతాలు కావచ్చు.

కొన్ని సందర్భాల్లో, డయాబెటిస్ లేదా ప్రోస్టేట్ గ్రంథి సమస్యలు కూడా మూత్రం రంగు, పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి. దీనితో పాటు, గర్భిణీ స్త్రీలలో హార్మోన్ల మార్పుల కారణంగా కూడా మూత్రం పసుపు రంగులో కనిపించవచ్చు. మూత్రం రంగు నిరంతరం మారుతూ ఉంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..

మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి

ప్రతిరోజూ 7-8 గ్లాసుల నీరు త్రాగాలి. దాదాపు మూడు నుంచి 4 లీటర్ల నీటిని తీసుకోవాలి..

విటమిన్ సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోకండి.. వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోండి.

ఉదయం నిద్ర లేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు త్రాగాలి.

అధిక ఉప్పు %-% ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

మూత్రం మంటగా, నొప్పిగా లేదా రంగులో మార్పు అనిపిస్తే, వెంటనే తనిఖీ చేయించుకోండి.

పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోండి.

ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండండి.. పైన తెలిపిన లక్షణాలతోపాటు.. మీకు ఏదైనా సందేహాలుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి.

# ఛాతీలో మంట వేధిస్తుందా? అయితే ఇలా చేయండి!



వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

ఈ ఆసనం ఎలా వేయాలంటే.....

చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.

ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.

ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.

ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.

ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

అధోముఖశవాసనం

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే....

చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.

ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.

చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి.

కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.

ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి.

ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి.

ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.

బాలాసనం

ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది. ఫలితంగా అసిడిటీ తగ్గుతుంది. ఈ ఆసనం వేసినప్పుడు జీర్ణసంబంధ అవయవాలకు మర్దన జరిగి, బలపడతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే....

మెకాళ్ల మీద, రెండు పాదాల బొటనవేళ్లు ఒకదానికొకటి తగిలేలా కాళ్లను వెనక్కి వాల్చి కూర్చోవాలి.

నడుము పైభాగాన్ని ముందుకు వంచి, పడుకోవాలి.

చేతులు రెండూ ముందుకు చాపి, మోకాళ్లకు సమాంతరంగా నేల మీద ఆనించాలి.

భుజాలు రెండూ కిందకు వాల్చాలి.

ఈ భంగిమలో 30 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా పైకి లేవాలి.

# ఇది కేవలం హనీమూనే.

## ముందుంది ముసళ్ల పండగ.. శుభమన్ గిల్ కు గంగూలి వార్నింగ్



భారత టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తన కెరీర్‌ను అద్భుతంగా మొదలుపెట్టాడు. తన కెప్టెన్సీలో భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో విజయం సాధించింది. అయితే, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ భారత కెప్టెన్‌ను రాబోయే కష్టాల గురించి ముందుగానే హెచ్చరించారు. భారత జట్టు మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ శుభ్‌మన్ గిల్ ప్రదర్శనను ప్రశంసించారు. అయితే అసలైన కెప్టెన్సీ సవాలు ఒత్తిడి పెరిగినప్పుడు మొదలవుతుందని ఆయన గుర్తు చేశారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. “బ్యాటింగ్ చేస్తూ అతని అత్యుత్తమ ప్రదర్శనను నేను ఇప్పటివరకు చూశాను. అతను ఇప్పుడు కెప్టెన్ అయ్యాడు. ఇది హనీమూన్ పీరియడ్. కానీ కాలంతో పాటు అతనిపై ఒత్తిడి పెరుగుతుంది. రాబోయే మూడు టెస్ట్ మ్యాచ్‌లలో ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది” అని అన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతను మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో 146.25 సగటుతో 585 పరుగులు చేశాడు.

ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.తన ఈ అద్భుత ప్రదర్శనతో భారత్ ఇంగ్లాండ్‌పై రెండో టెస్ట్‌లో 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అంతకుముందు లీడ్స్‌లో జరిగిన సిరీస్ మొదటి మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 147 పరుగులు చేశాడు. లీడ్స్‌లో భారత్ మొదటి టెస్ట్ మ్యాచ్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. మూడో టెస్ట్ గురువారం నుంచి లార్డ్స్‌లో ప్రారంభం కానుంది.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో గిల్ దూకుడు సిరీస్‌కు ముందు 24 ఏళ్ల శుభ్‌మన్ గిల్ 23వ స్థానంలో ఉన్నాడు. బుధవారం విడుదలైన ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌ల తాజా ర్యాంకింగ్స్‌లో 15 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో అత్యుత్తమ ఆరో ర్యాంకుకు చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో చేసిన 430 పరుగులతో, అతను ఇప్పటివరకు రెండు టెస్టుల్లో మొత్తం 585 పరుగులు చేశాడు. ఇంకా సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. గిల్ కెరీర్‌లో అంతకు ముందు అత్యుత్తమ ర్యాంకింగ్ 14, అది సెప్టెంబర్ 2023లో సాధించాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..